Regd No. H. 40 / M. 3813

ప్రతి సోమ, గురువారము వెలువడు జాతీయ పత్రిక

సంపుటము ౧౬. సంచిక ౪౫

గోలకొండపత్రిక

102666

విడిపత్రిక ఒక అణా

హైదరాబాదు దక్కన్
శా. శ. ౧౮౬౪
చిత్రభానుసం॥ర
వైశాఖ శు॥౧౫
గురువారము
౨౬-౭-౧౩౫౧ఫ.

న్యూకాలిడోనియాలో అమెరికావారి సేనలు

నార్వేపై బ్రిటిషుమిత్రమండలి సేనల దండయాత్ర భయము

ఏప్రిలు ౨౮, ౨౯ తారీఖులలో వచ్చిన యుద్ధపంబంధమైన విశేషములు క్రిందవివరింపబడుచున్నవి.

బర్మా

బర్మాలో జపానీయసేనలు దక్షిణషాన్ స్టేటులలో ప్రవేశించినవి. ఏప్రిలు ౨౭వ తేదీన క్యాంగటుంగ్ రంగములో బ్రిటిషు-చైనీయసేనలను పూర్తిగా ఓడించి జపానీయ సేనలు ఉత్తరముఖముగ పోగా చైనీయసేనలచే వెనుకకు తరుమగొట్టబడెను. మన్డాలే నుండి దక్షిణమునందు ఒకచోట పోవుచుండిన జపానీయసేనకూడ చైనీయులచే వెనుకకు తరిమివేయబడినది. లాషియో జిల్లాలో ప్రవేశించియుండిన జపానీయ సేనలు తిన్నగా తప్పించుకొని ముందునకు దూకినవి.

ఇప్పుడు చైనీయసేనలు ఐరావతి రంగములో యెనాంగ్యౌంగ్ కు ఉత్తరమున వ్యాపించి గట్టిపడియున్నవి. బ్రిటిషుసేనలు వాటికిరువైపుల ఉత్తరమునందున్నవి. ఆ చైనీయసేనల వెనుక భాగమున బ్రిటిషు సేనలున్నవి. సిట్టాంగునదీరంగములో టాంగూ వద్ద ఘోరమైన పోరాటము జరుగుచున్నది. కారెన్నిరంగములో జపానీయసేనలు [illegible] నుండి [illegible] ఆక్రమించినవి. [illegible] సాల్వీనదీరంగములో ఒకజపానీయ సైనికదళము [illegible] నుండి ఉత్తరముఖముగను, మరొకటి [illegible] ఇంకను పడమట ౧౬ మైళ్ళదూరమునను పోరాటములు చేయుచున్నవి. ఈ సాల్వీనదీరంగమందు చైనీయసేనలకు కలుగుచున్న ఎదురుదాడులు లాభించుచున్నవట.

చైనా

చైనాలోని యాంగ్సి రాష్ట్రమందు మధ్యభాగమున జపానువారలవిమానాలు పోయి ౨౬, ౨౮ తేదీలలో బాంబులను వేసినవి. ౨౬వ తేదీన చేకియాంగు రాష్ట్రములోకూడ [illegible] పై జపానీయ విమానాలదాడులు జరిగినవి.

చైనాదేశములో ఫూకియా రాష్ట్రమందు పడమటిసముద్రతీరమునకు సమీపములో జపానీయ యుద్ధనౌకలు తిరుగుచుండగా చైనావారు తీరమందు పెట్టియున్న ఫిరంగులనుండి ఆయుద్ధనౌకలపైకి దెబ్బలుకొట్టుచున్నవి. అమాయ్ సమీపములోకూడ జపానీయనౌకలు తిరుగుచున్నవి.

ఆస్ట్రేలియా

ఏప్రిలు ౨౬, ౨౮ తేదీలలో న్యూగినీలోని పోర్టుమోర్స్బీపై జపానీయ విమానాలు వరుసగా వచ్చి రెండు తేదీలలో న్యూబ్రిటనులోని రాబౌలు మీదను, లేమాయిను ఆస్ట్రేలియామిత్రమండలి విమానాలు బాంబులను వేసినవి.

అమెరికాకు ఆస్ట్రేలియానుండి పంపించబడిన రాయబారులనాయకుడైన డాక్టర్ ఈవాట్ గారు అమెరికాలో మాట్లాడవలసినదాని పూర్తి చేసికొని చర్చిలుగారితోమాట్లాడుటకై లండనుకు పోవుచున్నారు.

రష్యా

రష్యాలో మాస్కో ప్రదేశములో కాలినిను వైపుజర్మనుల ఎదురుదాడులను రష్యనులు ఎదురుదాడులనరష్యనులు తరుముగొట్టినారు, ఫిన్లెండువైపుల రష్యనులు భీకరయుద్ధముచేసి ఒకముఖ్య దుర్గమునాక్రమించిరి. కుర్స్కు ప్రాంతములో రష్యనులు ఫలితాలపైపోవుటకు ఏప్రిలు ౨౭వ తేదీన పెద్దయాత్రను ప్రారంభించిరి; కుర్స్కునుండి ఓర్యోలుపోవుమార్గములో పోరాటము జరుగుచున్నది.

రష్యావారి సైబీరియాలో అమెరికను వైమానికుల నిర్బంధము

ఏప్రిలు ౧౮వ తేదీన రష్యావారి సైబీరియాలో అమెరికావారి వైనికవిమానమొకటి దిగవలసివచ్చినది. అందలి వైమానికులు జపానుపైకి [illegible] విమానములు చేసిన దాడులలో పాల్గొన్న [illegible]

... నియు నిర్ధారణక్కడ దిగవలసివచ్చెననియు చెప్పిరట, అంతర్జాతీయశాసనమును సరించి వారలను నిర్బంధములోనుంచినారని రష్యావారి మాస్కో రేడియోలో ప్రకటించబడినది. ఈ వంగతినంతయు రష్యాలో అమెరికాసంయుక్త రాజ్యపురాయబారియగు అడ్మిరల్ స్టాన్లీకి తెలిపినారు, స్టాన్లీగారు ఈవిషయమును అమెరికాకు తెలిపినారు. అమెరికాలో వాషింగ్టన్ పోస్టు అను పత్రిక యొక్క ౨౯వ తేది నాటిసంపాదకీయంలో రష్యనులు వారలకు అమెరికా విటనులు చేయుచున్నంత సహాయమును అమెరికాకు చేయలేకపోయినను అమెరికాకు ఆర్కిటిక్ రష్యాలోని కొన్నివిమానాలస్థానములను యిచ్చినచో జపానుపై అక్కడినుండి అమెరికావారలు దాడి చేయగలుగుదురని సూచించినది.

రష్యాసేన తిరుగు [illegible] దళములను కూడ లాగుకొనుచున్నదనియు, ఇప్పుడుజర్మను సేనల వెనుకభాగము విచ్ఛిన్నమగుచున్నదనియు రష్యాప్రభుత్వప్రకటనశాఖయొక్క అధిపతియగు లాజోవుస్కీగారు ౨౮వ తేదీన చెప్పిరి.

పునరారోగ్యము

బుచ్చివెంకటరమణయ్యగారి

లివర్ క్యూర్

బిడ్డల లివర్ & స్ప్లీన్ వ్యాధుల చికిత్సలో ఆలస్యము చేయుటగాని, అలక్ష్యము చేయుటగాని, హానికరము. వ్యాధియొక్క మొదటి చిహ్నములు తెలిసిన వెంటనే శీఘ్రముగా ప్రఖ్యాతి పొందిన యీ అమోఘ ఔషధమును ఉపయోగింపుడు.

ప్రతి మందుల షాపులోను దొరుకును; లేదా యీదిగువ విలాసమునకు వ్రాయుడు.

బుచ్చి వెంకటరమణయ్య & సన్సు,
1/1, బ్రాడీస్ రోడ్, మైలాపూరు, మద్రాసు.
ఇంకను:- బొంబాయి, కలకత్తా, లక్నో, బెంగుళూరు, తిరుచునాపల్లి, విజయనగరము
అందు కూడ ఆఫీసులు గలవు.

స్థానిక వార్తలు

ఆం. మ. స్థాయిసంఘ సమావేశము

హైదరాబాదు; ౧౯వ ఖుర్దాదు:—

నిజాంరాష్ట్ర ఆంధ్రమహాసభా స్థాయిసంఘపు సమావేశము ఈరోజు సాయంత్రము ౬ం, ౩-౧౫లకు శ్రీ. కొండా వెంకటరంగారెడ్డి(అడ్వొకేటు) గారిగృహమునందు శ్రీ. రావినారాయణరెడ్డిగారి అధ్యక్షతనజరిగెను.

శ్రీ. అధ్యక్షులవారుసమావేశమును ప్రారంభించుచు విచ్చేసినసభ్యులకు కృతజ్ఞతను తెలిపిరి— మహాసభ సంవత్సరకాలములో ఉద్యమనిర్వాహణమునందుతోడ్పడినవారికి కృతజ్ఞతను తెలిపిరి. పిమ్మట దేశీయులందరు కలుగవలసిన కలుగుచున్న చైతన్యమునుగురించి ప్రసంగించుచు, వారిచైతన్యము వారికైనందిన సమస్యలకు సంబంధించినదిగానుండుటముఖ్యమనియును, అట్టి చైతన్యములన కాలిక్రమములో మిక్కిలిఅనకాశములభించి సమస్యలుపరిష్కరింపబడుటలో సౌలభ్యమేర్పడునని తెలిపిరి— వైవిధ్యముగ కార్యనిర్వహణమునకై చైతన్యముగలిగిన కార్యకర్తలుమిక్కిలి అవసరమనినుడివిరి. తర్వాత శ్రీ. అధ్యక్షులవారు తమపర్యటనసమయమునందు కలిగినఅనుభవములను నివేదించిరి.

అంతర్జాతీయపరిస్థితులచే మహాసభపైగల బాధ్యతనుగురించిప్రసంగించుచు, దేశీయులెక్కడను న్న కార్యకర్తలక్కడనుండి దేశీయులశాంతి, భద్రతలవిషయమై ఎంతో పాటుపడవలసియున్నదనియు, ఈవిషయసమయమున కార్యకర్తలుతమ బాధ్యతనుగుర్తించకపోయినచో, లోగాప్రజలకు విశ్వాసము పోల్పోవుదురనియు తెలుపుచు, సభ్యులందరు బాధ్యతను గుర్తించవలసియుండునని ప్రసంగమునుముగించిరి.

కార్యదర్శి శ్రీ. చిక్కపల్లి రామచంద్రరావు గారు గతసభాచర్యచదివినతర్వాత, అర్థకార్యదర్శి శ్రీ. బట్టికోట అల్వారుస్వామిగారు స్థాయిసంఘ వార్షిక కార్యనివేదిక నుచదివిరి తరువాత చిత్రభానుసంవత్సరమునకై బడ్జెటు ప్రవేశపెట్టబడి ఆమోదింపబడెను,

నవ ఆంధ్రమహాసభ రంగటుజిల్లా ధర్మవరములో జరుపుటకైవచ్చిన అహ్వానమును స్థాయిసంఘమువారు ఆమోదించిరి.

పిమ్మట ప్రభుత్వమువారు రాజ్యాంగసంస్కరణముల సంబంధములో ఏర్పాటుచేయనున్న జిల్లా సభలవిషయములో ప్రజలుపాల్గొనరాదని తీర్మానించిరి.

పిమ్మట శ్రీ మం. రామచంద్రరావు గారు ఉపన్యసించుచు ప్రజోద్యమములందు జరుగుచుండు పనులు కాలబద్ధతో కొలచుట సాధ్యముకాదనియు, కార్యక్రమము దేశీయులకొంతవరకు లాభించుచున్న దేగమనించవలసియుండుననియు తెలిపిరి కార్యకర్తలమన ఉద్యమము ప్రజాఉద్యమమునిపని చేయవలసియున్నదనియు, అధ్యక్షులైన శ్రీ రావినారాయణరెడ్డిగారు తమఅధ్యక్షకాలములో ఉద్యమనిర్వాహణమునందు మిక్కిలి శాంతితోను, సామరస్యముతోను మెలగిరనియు అదివారిలోనున్న గొప్ప సామర్థ్యము, గుణమనియు నుడివిరి. పిమ్మట, "దేశకాలాభిరుచులననుసరించి ఉద్యమమునిర్వహించుటయందే శమమ చైతన్యమెనరింతుమని" సెలవిచ్చుచు శ్రీ అధ్యక్షులవారికి తమపక్షమునను, స్థాయిసంఘసభ్యులపక్షమునను అభినందించిరి. పిమ్మట శ్రీ కార్యదర్శిగారి కృతజ్ఞతతో సాయంత్రము ౬ం, ౫-౪౫లకు సమావేశము ముగిసెను

(ఈవార్త మాకు ౨౦ ఖుర్దాదు నాడు అందినది—గో. ప.)

ఆంధ్రహిందూ మహాసభ

హైదరాబాదు సంస్థానహిందూ ప్రజామండలి వారు ఆంధ్రహిందూమహాసభను మే నెల మొదటి వారములో జరుపుటకు నిశ్చయించినారు నగరములోనే జరుగునని తెలుపబడినది ఇంతలో అధ్యక్ష నియామకము ప్రకటింపబడును దానికి సంబంధించిన ఇతరవిషయాలను ప్రకటింపబడును.

సికింద్రాబాదులో ఒకరి పెలుపాడు ... ప్రాతఃయించీదిలో కోమటివారిపెండ్లి ఊరేగింపు జరుగుచుండెను. పెండ్లికి విచ్చు లైనవాడు ... పోటాట్ములు అయుధాలుగా చేసుకొని ఊరేగింపు పైబడ్డారు— అంతలో పోలీసువారుకల్పి అల్లరికా కుండా ఏర్పాటు చేసిరి.

... ...

స్త్రీ పురుషుడుగా మారుట

ఇదివరలో హైదరాబాదు కందసామి తోటలో లక్ష్మీ బాయియను బాలిక పురుషుడుగా మారుటనుగురించి వ్రాయబడెను అదేమ ౨౦ ఖుర్దాదు నాడు మద్రాసునుండి అస్పత్రిలో చికిత్సపొంది లక్ష్మణరావుగామారి స్వగృహమునకువచ్చెను ఇప్పుడు లక్ష్మణరావునకు స్త్రీచిహ్నములుగాని సంపూర్ణచిహ్నములుగాని యేమాత్రము అగుపడుటలేదు పుష్టిగ అయుయున్నట్లుగాన్నాడు మాటలనుబట్టిగాని యేమాత్రము అనుమానముకలుగకుండ నట్లుగామారినవారు ఆశ్చర్యపడుచున్నారు అప్పుడుకి౧౬ ఏండ్లవయస్సుండును ప్రస్తుతము కోటు ప్యాంటు అంగీవేసుకొని ధరించుచున్నాడు ఆరోగ్యముబలము, ఉత్సాహము, దర్పము కలిగి యున్నాడు ......

బోధుకాలాకాలోని భోవాయలను గ్రామములో ఒకస్త్రీ తనభర్తచనిపోయినప్పుడే సహగమనంచేయునని విహార్ గవర్నరు పట్టుపట్టెను—అప్పుడు నిరోధించబడెను—మరలకొన్నిదినాలతర్వాత అమెఆదేపట్టింపుతో నుండగా గంటలమంటలతో ఊరేగింపుజరిగెను అమెగుర్రముపై ఎక్కి భర్తనుకాల్చినస్థలమునకు కాలిచచ్చెను— దానివిచారణ స్పెషల్ మెజిస్ట్రేటుకచ్చేరిలో జరిగెను. న్యాయాధికారి [illegible] వ్యాసమును తమతీర్పులో ఎక్కించుటకు ఇదివరకాదుకాని అట్టి హత్యయని నిర్ణయించి దానికి తోడ్పడినవారిలో ఒకరిని మందిపై సరియగు సాక్ష్యము లేదనివదలివేసినారనుండి పై అపర్ధానుకస్థిరపరచి సెషన్సులోనికిప్రవేశపెట్టిరి. ......

గురువారము నాడు హైదరాబాదు జనప్రముఖులలో ముసల్మానుల మేలాముని బీసభజరిగెను. దానికి గౌ॥ అబ్దుల జబ్బారు ప్రతిగారధ్యక్షతవహించిరి అసభలో నవాబుహైదరుయారుగంగుబహద్దరుగారిట్లుపన్యసించిరి—"సికింద్రాబాదునగరములో హైదరాబాదు ఉన్నది. అందుచేతవిమానాలదాడులనుండి హైదరాబాదునకు అపాయమున్నది మేము ఈవిషయము లోకరంగ ప్రభుత్వాలతో చర్చచేసినాము—వారితో ముస్లిముల భాగముగురించి చాలాఅలోచనలున్నవి రాత్రిళ్లలోనిద్రపట్టకుండా ... హైదరాబాదులో కొన్ని వందలకొలది కొన్నిపేలమందివచ్చిపోదురు చాలాస్త్రీలు ... ప్రభుత్వ మూరకుండ ... ఏర్పాటుచేయుచున్నది ... ఈసందర్భములో ముసల్మానులు పట్నమునుండి వెడలిపోరాదని ... నగరంలో ముసల్మానులంతా విశేషంగా పర్యాటకోద్యోగాలపై ఆధారపడి ఉన్నారు— వాటినివదలి ఎక్కడికి పోయినను వారికెంతో ఇబ్బందిగనుండును ... ముసల్మానులకు హిందువుల కల్లోలముల సమయమున ... అంటే ఈ ఇరవై ఏండ్ల క్రిందట ... మనకిచ్చినవారు ... మనము వదలిపోవుచున్నాము ... పట్నములో కొంతకాలము ఉండుటలోనే లాభమున్నది"

6 వ వారము

నేటిరాత్రి

న్యూథియేటర్సువారి అద్వితీయ చిత్రము

న్యూథియేటర్సువారి "దేవదాస్". "ప్రెసిడెంట్" చిత్రాల కేవలము తీసిపోని చిత్రం

డాక్టర్



జ్యోతిప్రకాశ్. పంకజ్ మల్లిక్, భారతిదేవి అహీన్ చౌదరి మొదలగువారు నటించిరి.

నిషాత్ సినిమా

(పూర్వపు సెంట్రల్ లో)

5 వ వారము

సారథివారి

పత్ని

రాబోవు చిత్రము: 'సంత్ సక్కు'

రాజేశ్వర్ టాకీస్

సికింద్రాబాదు

రాయల్ హోటల్

ఫోన్-3462

మీరు హైదరాబాదువచ్చునప్పుడుమాహోటలుకు తప్పక దయచేయుండి. బి. జి. స్టేషనుకుదగ్గర అన్నివిధముల నూతనసౌకర్యములు. శాకాహారులకును, మాంసాహారులకును కూడ ప్రత్యేకఏర్పాట్లు దయచేసి ఒకసారి పరీక్షించండి.

గోలకొండపత్రిక

చిత్రభాను సం॥ర వైశాఖ శు॥ ౧౫ గురువారము

సర్కారీ సభలు

హైద్రాబాదు ప్రభుత్వమువారు ప్రకటించియుండిన రాజ్యాంగ సంస్కరణములలో ఒక అంతర్భాగమైన సర్కారీజిల్లా సభలస్వరూపమును వాటి నియమములను వాటిపద్ధతులను ఉద్దేశములను గతవారము ప్రకటించినారు. వాటివివరములను ఇదివరకే మా పత్రికలో తెలిపియున్నాము. సభలఉద్దేశమును ప్రభుత్వమువారిట్లు తెలిపినారు "ప్రజలకును సర్కారీ అధికారులకును, సామరస్యముకలిగించుట, పల్లెటూరుజనులకు సర్కారీఅధికారులతో కలియుటకవకాశమిచ్చుట వారిభావములను అధికారులకు వ్యక్తపరచుటయై యుండును"

ఈసభలవలన లాభమా? నష్టమా? ఈసభలకును కర్ణాటాంధ్ర మహారాష్ట్ర జిల్లామహాసభలకును ఏమిభేదము? భేదములేదందురా మరల యీసభలవర్పాటుచేయు శ్రమయెందులకు? భేదమున్న దందురా ఆపైన పైమూడు ప్రాంతీయ జిల్లాసభలోని లోపాలేటివి? పల్లెప్రజలు ప్రభుత్వాధికారులతో తమఅవసరాలను ఇదివరలో తెలుపుకొనుచుండిరా లేదా? తమ మొరలను తమయిబ్బందులను తెలుపుకొనియుండిరా లేదా? తెలుపుకొనియుండినచో వాటిగతియేమయ్యెను? వెంటనే చర్యలుతీసుకొనబడెనా? లేదా? తీసుకొనబడకుండిన యికముందు జరుగు సభలలోమాత్రముతీసుకొనబడునను భద్రతకలదా? ప్రజలుకాబోవు సర్కారీసభలలో ఏలాటిమొరలు తెలుపుకోవలెను. తెలుపుకొనువారు ఎట్టివారు? వారుప్రజలప్రతినిధులా? లేక సూబేదారు యొక్కయు జిల్లాతాలూక్దారు యొక్కయు ప్రతినిధులా? ఇట్టిప్రశ్నపరంపర యెంతైనను చేయుటసులభము?

బ్రిటిషిండియాలో సహాయనిరాకరణోద్యమము స్థాయిలో జరుగుచుండినకాలములో అనగా ౧౯౧౯—౧౯౨౦ ప్రాంతములో బ్రిటిషుప్రభుత్వమువారు వివిధరాష్ట్రములలో అమన్‌సభలను స్థాపించిరి. కరపత్రములను లక్షలకొలది వివిధభాషలలో ముద్రించి పంచిపెట్టించిరి. తమకనుకూలురగు బుద్ధిమంతులచేతను బిరుదావళీవిరాజమానులచేతనుఉన్న తాధికారులచేతను సభలుచేయించి ఉపన్యాసాలిప్పించిరి. తీర్మానాలనుచేయించి సహాయనిరాకరణమును ఖండింపజేసిరి. ప్రభుత్వవిధానమును సమర్థించుచూ వచ్చిరి. కానిఎన్ని చేసినను కంఠశోష, శుష్కశ్రమ, ప్రజల ద్రవ్యనష్టము కలిగెను. అమన్‌సభలు కొన్నిమాసాలలో మాయమయ్యెను. అమన్‌సభలలో ప్రజలు చేరలేదా? బాగాచేరిరి. చెవులారవినిరి. కానివాకిలీవరకులే ఆసభలలో ఉండినవి వారిహృదయాలు వారిమనస్సులెన్నడో కాంగ్రెసువారికి అప్పజెప్పబడియుండెను. చిల్కలు ఎగిరిపోయియుండెను. ఉత్త పంజరాలుమాత్రమే అమన్‌సభవారికి దొరికియుండెను. దాన్నివారు నిదానముగా తెలుసుకోగలిగిరి. అమన్‌ సభలు ఎటువచ్చినవి అటుపోయెను. దీనివలన మనమ్ముగ్రహింపవలసినదే కాక ప్రభుత్వమువారును గ్రహింపవలసినదేమనగా ప్రజలకు చదువురాకున్నను, వారికిరాజనీతి తత్త్వాలలోనుపాయులు వాటిలోని భూల్‌భులియాలు తెలియకున్నను వారింతమాత్రము వెంటనేకాకున్నను కొన్నాళ్ళకైనను గ్రహించుకోగలరు తమకొరకని సాగింపబడు ఉద్యమాలునిజముగా తమకులాభకారులా! లాభకారులైనచో వారువాటినిగట్టిగాపట్టుకొందురు. లాభకారులు కావనియు వట్టిబూటకాలనియు వారిమనస్సులకు స్పష్టమైతే ప్రధానద్వారముద్వారా వీలులేకుంటే దిడ్డితలుపులద్వారా లేకగోడలుదుమికి యోయన్యజ్ఞాన దయాసింధో అని పలాయనమంత్రమును చదవుచూ లంఘించిపోవుదురు.

పై విషయములను దృష్టిలోనుంచుకొని ఏర్పడనున్న హైద్రాబాదు రాష్ట్రములోని ప్రభుత్వజిల్లాసభలను గురించి కొంతఆలోచింతము. హిందూస్థానము వలెనే దేశీసంస్థానములలోను ప్రభుత్వదృక్పథమునకు ప్రజల దృక్పథమునకు భిన్నతకలదను భావప్రజలతో ఏర్పడినది. ఉభయవర్గాలకును అవినాభావసంబంధముండవలెను- ఇదిమా ప్రభుత్వము. దీనికిమేము సర్వవిధములతోడ్పడుదుమను భావప్రజలలోను ఈప్రజలసేవకులముమేము, వీరిఅభిలాషలను నెరవేర్చి వీరికష్టాలనుతొలగించి వీరి కేదిహితమో దానినినమకూర్చి వీరినిసంతోషపెట్టుట మావిధిఅనిప్రభుత్వమువారును, వారిఅధికారులును భావింపవలెను. ఇది మూలసిద్ధాంతము మూలము చెడినఅంతయుచెడును. పాదులుకదలిన బంగ్లాఅంతయు శిథిలమగుచు కూలుచుండును.

అయితే ప్రజలయిబ్బందులను ప్రభుత్వమువారు తొలగించుటలేదా? వారి క్షేమమును విచారించుటలేదా? అని ప్రశ్నించితే లేదనిమేముచెప్పము- కాని ప్రజలు కోరినంతవరకు జరుగుటలేదని మాత్రము ప్రజా సభలలో జరుగు విమర్శలు తీర్మానాలు చెప్పుచున్నవి- మన రాష్ట్రములో ప్రజలు కోరినదొక విద్యాపద్ధతి. ప్రభుత్వము సాగించునది ఇంకొకపద్ధతి. ప్రజలు ప్రభుత్వములో తమకును తగినంత స్థానముండవలెనని కోరుచున్నారు. కాని దానికవకాశాలు కలిగింపబడలేదు. ఇట్టి భిన్నదృక్పథములింకను కలవు- ఉభయుల కోరికలు తుల్యములై నుండవచ్చును. ఎన్నిటికైనను ప్రభుత్వమున్నూ ప్రజలున్నూ మధ్యమార్గములలో కలియకతప్పదు-

ఇప్పుడు ప్రసాదింపబడనున్నసర్కారీ జిల్లా సభలలో ప్రతిజిల్లాలోను ఏటేట ఒకసభ జరుగు. దానికి అధ్యక్షులు సూబేదారు. దానిని నడుపు వారందరును జిల్లాఅధికారులే. అట్టిసభలలో ప్రతిజిల్లానుండి ౩౦౦ మందిని సుబేదారుగారు ఎన్నుకొందురు. ఈమున్నూరు మందిని నామకరణము చేయుటలో ఏపద్ధతి యవలంబింతురో దానిపైజిల్లా సభాప్రాశస్త్యము ఆధారపడియుండును. పటేలు పట్వారీలు అందువిశేషముగానుండిన అది ప్రజల కొరకైన సభ అనిపించుకోనదు. వలనన ఏదు సర్కారి ఉద్యోగు లేయుని ప్రభుత్వమువారు రెండేండ్ల క్రిందటనే శాసించినారు. కావున వారిందు పాల్గొన కూడదని స్పష్టముచేయవలెను- సభకువత్తురని తెలుపుకొన్న అభ్యర్థులలోనుండి ప్రశస్తమైన ప్రజాసేవ Meritorious Public Service) చేసినవారిని ౩౦౦ మందిని పసందుచేసి నియమింతురని తెలిపినారు. ఇది మంచిపద్ధతియేకాని యీసేవయొక్క నిరూపణము భిన్నభిన్నముగా నుండవచ్చును ఇందుసల్యాగ్రహముచేసి జెయిలుకుపోయివచ్చినవారు చేరుదురా? ప్రజాహితసంస్థలను గ్రంథాలయములను బళ్ళను, మతసాంఘికకులసంస్థలనునడుపువారును చేరుదురా? దానధర్మాలుచేసి సవారు, సత్రాలు, దేవాలయాలు, దర్గాలు, మసీదులు కట్టించినవారు చేరుదురా? ఇదంతయు సూబేదారు యొక్కయు, మొదటి తాలూక్దారుయొక్కయు, విచక్షణపై ననేయుండునట.

మరియీసభలలో జరిగేవిషయాలేమిటివి? ప్రజలు తమకుండే యిబ్బందులను తెలుపుకొనవచ్చునన్నారు! ఇబ్బందుల కేమికొదువ? అముకగిర్దావరు లంచాలు తీసుకొన్నాడనికాని, ఆరుమాసాల సంవత్సరముపొడుగున విజ్ఞప్తి పెట్టినను అముకప్రభుత్వశాఖనుండి జవాబేలేదనికాని, అముకాధికారి బాహాటముగా పక్షపాతముచేయుచున్నాడని కాని, మాతాలూకాలో వెట్టి చాలాఉందని కాని ఇట్టి మొరలు చెప్పుకొనవచ్చునా? ఇంచుమించు జిల్లాఅధికారులందరును సర్కారీజిల్లాసభలలో పాల్గొనుచుండగా పెద్దపులుల వలెవారు ఎదుటనే సింహాసనములపై సుఖాసీనులై యుండగా రైతులు జంకులేకుండా అట్టియిబ్బందులను తెలుపుకొన సాహసింతురా? బ్రిటిషిండియా శాసనసభలలో సభ్యులుమంత్రివర్గమువారిపై ప్రశ్నల జల్లుకురిపించు చుందురు. పలుమారుమంత్రులు ఊపిరితిరుగక ఉక్కిరిబిక్కిరియై బెల్లముగొట్టిన రాయివలె మొండిచెట్టువలె కిమ్మనక కమ్మనక కూలబడు చుందురు. అక్కడసభ్యులకు బాహాటముగా తప్పుబట్టుటకు ఘాటుగావిమర్శించుటకు చెల్లుబడిని (ప్రివిలెజి) కలిగించియున్నారు. మనసర్కారీ జిల్లాసభలలోను ఇట్టిఅభయము ప్రజలకిచ్చుచున్నారో లేదో తెలియదు. ఈప్రజలు ముఖ్యముగా పల్లెటూరివారే కావున వారుధైర్యముతో తమయిబ్బందులను తెలుపుకోగలుగుదురో లేదో? మరిసర్కారీసభలు ఏ భాషలోజరుగునో ఆముచ్చట స్పష్టముకాకపోయెను. అధికారులకు ఉర్దూవచ్చును. వారికి జిల్లాభాష చాలావరకు రాదు. సభలలో పాల్గొనుప్రజలకు అనగా పల్లెటూరివారికి తమమాతృ భాషతప్ప యితరభాషలు సాధారణముగా రావు. బహుశాదుబాషీలు ఏర్పాటగుదురేమో?

కానున్న సర్కారీజిల్లాసభలలో మతములవారీగా సరాసరి సగం సగం సభ్యులుందురాయని శంకకలుగ వచ్చును. అట్టిదిలేనట్లున్నది. ప్రజలను మతమువారీగావిభజించుటచేత వారిలో విభిన్నతలు స్థిరపరుచుటయగును. ఈకారణముచేత మేముమతవర్గాల తూకము దేశమునకు లాభకారియని తలపజాలము.

ఆంధ్రమహాసభా స్థాయిసంఘము వారప్పుడే యీరానున్న సర్కారీజిల్లా సభలలో ప్రజలుపాల్గొనరాదనియు ఇవి ప్రజలకేవిధముగనుతృప్తికలిగింపవనియు నిర్ణయించినారు. మేమువారినిర్ణయమును సమర్థించజాలని స్థితిలోనున్నాము. ఈ సభలు ప్రజలకు లాభకరములా కావా యని నిర్ణయించుటకు ఇప్పుడు వీలులేదని తలతుము. తీసునెలతుదిలో మొట్టమొదటిసభలు జరుగుచున్నవి. అందేమేమి జరుగునో, ఎట్టివిధానమవలంబింపబడునో ఎట్టివారుఆహూతులగుదురో, ఏమేమిన వాదులుజరుగునో ఏమిజవాబులువొసగుదురో అందుపై ఏమిచర్య తీసుకొనబడునో ఇట్టివివరములు తెలుసుకొనిన తర్వాతి ఇటో అటో నిర్ణయించుకొనవచ్చునని అభిప్రాయపడుచున్నాము. ప్రభుత్వమువారు చేయుకార్యములలో ప్రజలకు లాభకరములగునవి ఉండినప్రజలు తప్పకుండా వాటినుండి లాభముపొందవలెను ఏవిలాభకరములుకావో వాటివిషయములో ప్రభుత్వమువారితో ముఖాముఖి తెలుపుకొనవలెను. అంతవరకు సహకారనిరాకరణము అసమంజసముగా నుండును.

రాజగోపాలాచారిగారి క్రొత్తపంథా

ఈఏప్రిలు ౨౩వ తేదిన మదరాసుశాసనసభలోని కాంగ్రెసుసభ్యులపార్టీ సమావేశముదాని నాయకుడగు సి.రాజగోపాలాచారిగారిఅధ్యక్షతనజరిగెను, సుమారు ౮౦మంది సభ్యులువచ్చిరి.

భారతదేశములో జాతీయప్రభుత్వము నేర్పాటుచేయుటకై ముస్లింలీగువారిపాకిస్థాన పద్ధతికి ఒప్పుకొని జాతీయప్రభుత్వమునేర్పాటుచేయుటకై ముస్లింలీగును పిలువవలెననియు, మదరాసు రాష్ట్రములో ప్రజాప్రతినిధిప్రభుత్వమునేర్పాటుచేయుటకు అఖిలభారతకాంగ్రెసుపరిషత్తువారు అంగీకరించవలెననియు రెండుభాగములుగల ఒక తీర్మానమును రాజగోపాలాచారిగారు ప్రవేశపెట్టిఉపన్యసించిరి,

శ్రీటంగుటూరి ప్రకాశంపంతులు గారు ప్రతిఘటించిరి, ఆఖరున రాజగోపాలాచారిగారు సమాధానము చెప్పిరి.

తుదకు ఓట్లులెక్కించేటప్పుడుసభలో ౭౫ మందిమాత్రమేఉండిరి, తీర్మానములోని అఖిలభారతదేశసంబంధభాగానికి ౫౫గురు అనుకూలముగాను ౧౫గురు ప్రతికూలముగాను ఓటులనొసగిరి. ముగ్గురుతటస్థముగనుండిరి,మదరాసురాష్ట్ర సంబంధభాగానికి ౫౯మంది అనుకూలముగను ఇద్దరుప్రతికూలముగన ఓటులనిచ్చిరి, ఇట్లుతీర్మానములోనిరెండుభాగాలనుసభవారు ఆమోదించి వక్కాణించినది,

౨౪వతేదిన రాజగోపాలాచారిగారు వర్ధాకు పోయిరి, ౨౫వ తేదిన సేవాగ్రామంలో గాంధిమహాత్మునితో సంభాషించిరి,

... ...

రాష్ట్రపతిఆజాదుగారి ఆక్షేపణ

ఏప్రిలు ౨౫వతేదిన కాంగ్రెసు అధ్యక్షుడగు మౌలానాఅబుల్‌కలాంఆజాదుగారు మద్రాసుశాసనసభయొక్క కాంగ్రెసుపార్టీవారుగావించిన తీర్మానముపై ఈక్రిందిప్రకటనను గావించినారు:-

"కాంగ్రెసుకార్యసమితి సభ్యులైయుండిరూన శ్రీ రాజగోపాలాచారి గారివంటివారు ఇట్టి వైఖరిఅవలంభించుటనాకుఆశ్చర్యముకలిగించుటయేగాక బాధనుగూడాకలిగించినది వారికినాకుగలసంబంధముఎంతప్రియతమైనను, కాంగ్రెసుఅధ్యక్షునిహోదాలో నేనుచర్యగైకొనుటకు క్షణమాత్రముగూడా విలంబనముచేయునవిచారించుచున్నాను- నేనువారితో ఈవిషయమున తర్కప్రత్యుత్తరములు జరిపించుచున్నాను-

రాష్ట్రీయుల అభిప్రాయమును వెల్లడించుటకు రాష్ట్రీయకాంగ్రెసు సంఘములే అర్హమైన సంస్థలు- ఇందుకుశాసనసభలోని కాంగ్రెసుపార్టీవారుఅర్హులుగారు. దీనిమాటఇట్లుండ సభలో కాంగ్రెసుపక్షములోనిఅరువదిసభ్యులు హాజరుకాలేదు, కాంగ్రెసుపక్షమునందలి ౧౯౦మంది సభ్యులలో ౭౫మందిమాత్రమే హాజరయిరి, అందును ఓటింగులో అనుకూలముగ ౫౫గురే ఓటుచేసిరి, ఆస్థితిలో రాష్ట్రములోని కాంగ్రెసువాదులు అత్యధికసంఖ్యాకులు ఆమోదించిరని చెప్పుట ఎంతమాత్రము యుక్తముకాదు."

పాకిస్థానవిధానమునకు కాశ్మీరుప్రాతికూల్యము

కాశ్మీరుమహారాజాగారును, దివానుగారునుగావించిన ప్రకటనలలో భారతదేశములోఒకయూనియనుకంటెఎక్కువ ఏర్పడకుండ చూడవలెనని హెచ్చరికచేయబడియుండెనుగదా! కాశ్మీరమునుపాకిస్థాన పథకములో చేర్చుకొనుటకై అక్కడిముసల్మానులను కలియుగలుపుకొనుటకై ఎన్నో ప్రయత్నములుచేయబడినవి- కాని అక్కడి మహమ్మదీయముఖ్యనాయకుడును జాతీయవాదియునగు యస్.యం. అబ్దుల్లాగారు భారతదేశమంతయు ఒక్కటిగ ఉండవలసినదేకాని పాకిస్థానవిధానమునకు తామసమ్మతించుటలేదనిచెప్పిరి. తర్వాతవేరేముసల్మానులను కొందరినిపాకిస్థానఆందోళనబలపరచుటకై కాశ్మీరములో ఒకవర్గముగ ఏర్పాటుచేసినారు అయితే ఈపక్షములోనివారు చాలకొద్దిమందియని "హిందూ" పత్రికయొక్క జమ్మువిలేఖరి ఏప్రిలు ౧౧వ తేదిన ఈపత్రికకుపంపినవార్తలోనున్నది.

క్రిప్పుగారి రాయబారముల సందర్భములో అబ్దుల్లాగారిపక్షమువారు కోరినకోరికలు ఏదో ఒకవిధముగా కాశ్మీరుదివానుగారిచే అంగీకరించబడినవి, ఇదియుమహారాజాగారియుటీవలిప్రకటనయు [illegible] మొట్టఎక్కినట్లు చేసినవని కాశ్మీరములోనివా [illegible] చున్నారట.

అయితేఅబ్దుల్లాగారిపక్షమువారు శాసనసభలో కాముసల్మానుఅభ్యర్థులకు ఇంకాఎన్నికలు జరిపించవలెనని [illegible] ఆ ఎన్నికలుజరిపించి రాజ్యాంగసంస్కరణసభకు కాశ్మీరప్రజలచేతను, శాసనసభచేతను ఎన్నుకొనబడినప్రతినిధులను పంపుట కేర్పాటుచేయునో, అబ్దుల్లాగారి నేషనల్ కాన్ఫరెన్సుపార్టీ, కాసాన ప్రభుత్వముతో ఎవొకపద్ధతిమైన సమాధానమును కోరగలదట.

క్రిప్సుగారు సాధించినదేమి?

సర్ స్టాఫర్డ్‌క్రిప్సుగారు ఏప్రిలు ౨౧వ తేదిన లండనుచేరిరి- ౨౨వతేదిన పత్రికల ప్రతినిధుల సభలో ఇట్లుచెప్పిరి-

మొదటిముఖ్యవిషయమేమనగా యుద్ధమంత్రివర్గమువారొక నిశ్చితమైనవిధానమునతయారుచేసి భారతీయనాయకుల సలహానుబట్టి భవిష్యత్తులో మనకుభారతీయులతో సంబంధములుండుటెట్లను నిర్ణయించగలిగిరి- మరియు ప్రస్తుతపు కష్టకాలములో దేశమునురక్షించుకష్టకార్యమునందు భారతీయనాయకులుసహాయముచేయుటకు వీలు కలిగింపదలచిరి-

రెండవది ఈమాటురాయబారములను క్రొత్తపద్ధతిమీద జరిపితిమి. భారతీయ నాయకులను లండనుకుపిలిపింపకుండ యుద్ధమంత్రివర్గమువారి విధానములుకూర్చిభారతీయనాయకులతో చర్చించి, ఆదివారికిసమ్మతముగా నుండునట్లు సవరించుటకుగాను యుద్ధమంత్రివర్గసభ్యునొకనిని మనముభారతదేశమునకు పంపితిమి- ఇట్టి ప్రణాళికను మొత్తముమీద భారతీయులంగీకరింతురాలేదా నిరాకరింతురనువిషయము మనకుతెలిసినదే- ఎందువల్లననగా ప్రస్తుతభారతదేశపరిస్థితులలోనెక్కడవారు నిరాకరింపు ప్రణాళికను భారతీయులలో హెచ్చుమందిఅంగీకరింపరు- ప్రజలలో నధికసంఖ్యాకులు ఒకప్రణాళికనునిరాకరించి,తక్కినవారుదాని నంగీకరించునో అంగీకరించువారు బ్రిటిషుసామ్రాజ్యతత్త్వమునకుదాసులనిఅందురు,

మూడవది ఈరాయబారములవలన స్థితిగతులుచాలవరకుస్పష్టమైనవి- యుద్ధానంతరము భారతదేశభవిష్యత్తువిషయమై బ్రిటను అవలంబింపదలచినవైఖరిని భారతదేశమునకు మాత్రమేగాక బ్రిటిషుప్రజలకు, అమెరికాముఖ్యప్రజలకుగూడ స్పష్టముగా నిర్ద్వంద్వముగా తెలుపబడినది-

నాల్గవది: ఈరాయబారములమూలముగా బ్రిటిషుప్రజలయొక్కయు,బ్రిటిషుప్రభుత్వముయొక్కయు,సద్భావముభారతీయప్రజలకును ఇతరులకును స్పష్టమైనది.

ఇప్పుడుసమస్యరాజకీయసమస్యకాదు- దేశరక్షణకుసంబంధించిన సమస్యయైయున్నది-భారతదేశరక్షణములోసర్వశక్తుల తామూతోడ్పడెదమని చాలమందినాయకులువారు వాగ్దానముగావించిరి. ఈరాయబారము ... దేశరక్షణకు తోడ్పడుదురని యే నేనునమ్ముచున్నాను- [illegible] భారతప్రభుత్వములోచేరకున్నను, [illegible] దేశరక్షణకు తమశక్తి [illegible] గావించెదరు-

కనుక ఈరాయబారముల పర్యవసానం నాకు నిరుత్సాహముకలిగించుటలేదు- ప్రోత్సాహమే కలిగించుచున్నది తగినంత ప్రోత్సాహకరముగామాత్రముండకపోవచ్చును, కానిమనమూహించినచో నేర్పడియుండెడుస్థితికంటె ప్రస్తుతపరిస్థితులుచాలప్రోత్సాహకరముగానున్నది,

స్థిరచరాస్తుల వశపరచుకొనుటకు అధికారము

భారతదేశరక్షణ నియమాల సవరణ

డిల్లీ, ఏప్రిల్ ౨౫

భారతదేశరక్షణ నియమాలలోక సవరణగా యీక్రిందిప్రకటనను ఇండియా ప్రభుత్వమువారు చేసినారు;—

బ్రిటిషుఇండియా రక్షణకొరకుగాని, ప్రజాభద్రతకుగాని, ప్రజాశాంతిరక్షణకుగాని,జనమునకు కావలసినసరకుల సప్లయిలను, సదుపాయములను కాపాడుటకుగాని, యుద్ధమును సమర్థముగా సాగించుటకొరకుగాని అవసరమని కేంద్ర ప్రభుత్వమువారికిగాని, ఏరాష్ట్రప్రభుత్వమునకుగాని తోచినయెడల, ఏమైననుస్థిరాస్తిని, లేదాచరాస్తిని తమకు యివ్వవలసినదిగా ప్రభుత్వమువారు లిఖితముగా కోరవచ్చును.ఆట్టిలిఖితమైన ఆజ్ఞకుసంబంధించిన మరికొన్ని ఆజ్ఞలను సందర్భావసరముబట్టి జారీచేయవచ్చును.

అయితేమతసంబంధమైన దైవారాధనప్రయోజనములకుసంబంధించిన ఆస్తిని (అనగా ౧౮౬౩-నెం- నియమములోను ౭౨౦-నియమములోను చెప్పబడినఆస్తిని)మాత్రము యీనియమముప్రకారముగ ప్రభుత్వమువారుకోరరు- ప్రభుత్వమువారు ఏస్థిరాస్తిని తీసికొన్నయెడల ప్రభుత్వమువారిచే నిర్ణయింపబడిన ద్రవ్యపరిహారము యివ్వబడును-

ఉల్లంఘనమునకు శిక్షలు

ఎవరైనను యీనిబంధనలను ఉల్లంఘించినట్లయితే, ౩సంవత్సరములమించనిఖైదుశిక్షగాని, జుర్మానాగాని, రెండునుగాని విధింపబడును-

ఉల్కాపాతం

సనాతనుల ఉలుకు.

నూజివీటిక ౧౧ మైళ్లదూరములో ౨౨-౨ ప్రాతఃకాలమొక ఉల్కా (నక్షత్రముంటాను) ఆకాశమునుండిజారిపడెను- తారకాంతి చాలావరకు [illegible] ఉల్కాపాత, శాస్త్రప్రకారం [illegible] పూర్వాచార్యులు [illegible] హోమములు దేవత [illegible]

ఆంధ్ర రాష్ట్ర నిర్మాణము సర్ స్టాఫర్డు క్రిప్సుగారికి

ఆంధ్ర మహాసభాధ్యక్షుని విజ్ఞప్తి

కాశి, ఏప్రిల్ ౧౫:-

ఆంధ్రజిల్లాలను ప్రత్యేక రాష్ట్రముగా యేర్పరచుటను గురించి, ఆంధ్రమహాసభపక్షమున అధ్యక్షుడు సర్ విజయ గారు సర్ స్టాఫర్డు క్రిప్సుగారికి సమర్పించిన మెమోరాండము పత్రికలో ప్రకటింపబడినది. అందులో ఈక్రింది విషయములు గమనించదగినవి.

మదరాసు రాష్ట్రములో మొత్తము జనసంఖ్య ౪కోట్లు. వీరిలో ఆంధ్రులు ౧౭౦లక్షలమంది. ఆంధ్రజిల్లాల విస్తీర్ణము ౭౩౦౦౦చదరపుమైళ్లు. మదరాసు రాష్ట్రంలో ౧౯౦లక్షలమంది తమిళులున్ను ౪౦-౫౦లక్షలమంది కేరళులును, మరికొంతమంది కన్నడులునుకూడవున్నారు. ఆంధ్రదేశములో వుత్తరమున ౧౨జిల్లాలు ఒకదానికొకటి కలిసేవున్నవి. విస్తీర్ణమునకు ౭౦౦౦౦మైళ్లు, ఇదిగాక ౫౦౦౦౦మైళ్లు. ౧౦లక్షలమందిగాక, నిజాంసంస్థానములో ప్రత్యేకముగా ౫౦లక్షలమంది ఆంధ్రులున్నారు. ౧౯౩౬లో ఉత్కళమును ప్రత్యేకరాష్ట్రముగా చేసినప్పుడే ఆంధ్రజిల్లాలనుకూడా ప్రత్యేకరాష్ట్రముగా చేయవలెనన్న వుద్యమము ప్రారంభమయినది.

ఆంధ్రజిల్లాలను మదరాసు రాష్ట్రములో చేర్చుటవల్ల ప్రభుత్వములో ఆంధ్రులకు న్యాయముగా రావలసిన అధికారములు రాలేదన్న కారణమువల్ల మాత్రమే యీజిల్లాలను ప్రత్యేక రాష్ట్రముగా చేయవలెనని ఆంధ్రులుకోరలేదు. రాష్ట్రాలలో స్వపరిపాలన యేర్పరచి భాషలనుబట్టి రాష్ట్రములు యేర్పరచినయెడల ఆయాజిల్లాల ప్రజల కుశలభివృద్ధి, ఆత్మవికాసమున్ను లభించుటకు అవకాశముండదు. ప్రతిరాష్ట్రములోను ప్రత్యేకముగా కళాశాలలు, న్యాయస్థానములు శాసనసభలు యేర్పడవలెను. ఇప్పుడు కళాశాలలలో ఇంగ్లీషులో విద్యార్థులకన్ని విషయాలను బోధించుచున్నారు. న్యాయస్థానాలలోను శాసనసభలలోను చర్చలన్నీ ఇంగ్లీషులోనే జరుగుచున్నవి.

శాసనసభలలో సభ్యులుగా యెన్నుకోబడిన గ్రామస్థానిక ప్రతినిధులు దేశభాషలను బాగా అభ్యసించినప్పటికిన్ని, వారికి ఇంగ్లీషు రానందువల్ల శాసనసభలలో ఇంగ్లీషులో చేయ్యవలసిన వాదాలన్నియు జరుగుచున్నందువల్లను వారు చర్చలలో పాల్గొనుటకు వీలులేకుండా వున్న విషయమును ౧౯౩౯లో అధికారులు పూర్తిగా తెలుసుకోగలిగిరి.

మదరాసు కౌన్సిలులో 80 మంది ఆంధ్రులు, 80 మంది తమిళులున్ను, ౧౦ మంది కన్నడులున్ను, ౩ మంది యూరపియనులున్ను, ౨౦ మంది ముస్లిములున్ను సభ్యులుగావున్నారు. తెలుగు, టమిలు, కేరళం, కన్నడం, ఇంగ్లీషు, హిందూస్థానీయనే ఆరుభాషలలోను ఆయాభాషలవచ్చినవారు మాట్లాడితే ఈభాషలు రానిఅత్యధిక సంఖ్యాకులైన యితరసభ్యులకేమీ తెలియదు.

ఒకరాష్ట్రంలోవుండే ప్రజలందరును ఒకభాషనే మాట్లాడేయెడల ఆభాషలో కళాశాలలలో విద్య నేర్పవచ్చును. న్యాయస్థానాలలోను శాసనసభలు మొదలైనవాటిలోను ఆభాషలో నే అన్ని వ్యవహారాలనుకూడా జరుపవచ్చును. అప్పుడు గ్రామవాసులుకూడా శాసనసభలు మొదలైనవాటిలో జరిగే చర్చలలో చాలాఅధికంగా పాల్గొనుటకు వీలగును.

భాషలనుబట్టి రాష్ట్రాలను యేర్పరచేయెడల మొత్తము ౧౮ రాష్ట్రాలు యేర్పడుతాయి. ఇప్పుడు ౧౧రాష్ట్రాలున్నవి. వీటిలో మదరాసు, మధ్యరాష్ట్రము, బొంబాయి, ఈమూడురాష్ట్రములుపోవును. పంజాబు, సంయుక్త రాష్ట్రము, బెంగాలు, సరిహద్దు రాష్ట్రము, అసాము, ఉత్కళము, సంధు, బీహారు యీరాష్ట్రాలువుండును. క్రొత్తగా ఆంధ్ర, తమిళ, కేరళ, కన్నడ, మహారాష్ట్ర, గూర్జర యీఆరు రాష్ట్రాలు యేర్పడును. మొత్తము ౧౪ రాష్ట్రాలు మాత్రమే దేశములో వుండును. ఇండియాలో ముఖ్యమైన భాషలు ౧౪మాత్రమే వున్నవి.

ఆంధ్రరాష్ట్రము ఆర్థికముగా స్వయంపోషకముగా నేవుండుటకేమీ సందేహంలేదు. ఇప్పుడున్న రీతిగానే వ్యయములు వున్నయెడల ఖర్చులుపోను కొంతమిగులుకూడ యేర్పడును. దామాషా ఆదాయం పాలుకు ౨౩కోట్లు. సహాయాలు. బీహారు, మధ్యరాష్ట్రము, అసాము, ఉత్కళము, సరిహద్దురాష్ట్రము, సింధురాష్ట్రాల ఆదాయముకంటె ఆంధ్ర జిల్లాల యొక్క ఆదాయము యిప్పుడుచాలా హెచ్చుగా వున్నది.

ఆంధ్రతమిళ రాష్ట్రాలకు రెండింటికి మదరాసు నగరమే రాజధానిగావుండవలెను. దీనివల్ల చాల లాభములు కలుగును. వ్యయములు కూడా తగ్గును. నగరములో ఆదాయవిషయంలో ఒకరాష్ట్రమువారు మరియొకరాష్ట్రమువారికి ముజరాలను ఇచ్చుచుందురు. ఇప్పుడు ప్రతిశాఖలో వుద్యోగులసంఖ్య చాలా హెచ్చుగానేవున్నది. వీరినే రెండుశాఖలకు పంచిపెట్టవచ్చును. ఆపంపకము యీక్రిందివిధముగ జరుగవలెను.

హైకోర్టులో ౧౬మంది న్యాయమూర్తులలో ౬మంది ఆంధ్రరాష్ట్రానికి మిగతవారిని ఇతర జిల్లాలకు పనిచేయ నియమించవలెను. శాసనసభలోని సభ్యులు, సహకార [illegible] ఉండుటకు రిజిస్ట్రారు, పోలీసు [illegible] జనరలు డిప్యూటీలు, పరిశ్రమల డైరెక్టరు డిప్యూటీలు, విద్యాశాఖ డైరెక్టరు ముగ్గురు డిప్యూటీ వర్తక వ్యవసాయశాఖ డైరెక్టరువారు డిప్యూటీల వివరము పైదంపకం జరుగవలెను.

౧౯౩౯లో రాష్ట్రీయ శాసనసభలోను, భారత శాసనసభలోను దీనినిగురించి చర్చజరిగినది. ౧౯౩౮లో రాష్ట్రీయశాసనసభలో మరలచర్చజరిగినది. మదరాసుమంత్రివర్గమువారు దీనినిబలపరచిరి.

రెండు రాష్ట్రాలకును మదరాసే రాజధానిగా వుండవలెననువిషయములో అభిప్రాయభేదాలు కలిగెను. అందువల్లనే యిదికొనసాగలేదని తెలియుచున్నది. ఈవిషయమును సరిహద్దులమీద సంఘమువారికిన్ని, వారికాపిటలు కమీషనువారికిన్ని వదలవలెను. ఇప్పుడు ఇండియామంత్రి స్వతంత్రముగా ఆంధ్రజిల్లాలన్నిటిని ఒక ప్రత్యేకరాష్ట్రముగాచేయదలచుకుంటే వారు వెంటనే యిట్లుచేయుటకు అధికారంవున్నది.

ఆంధ్రజిల్లాలలోని ప్రజలందరుకూడా ప్రత్యేకాంధ్ర రాష్ట్రమునుకోరుచున్నారు. ఒక్క నిమ్న జాతిసంఘాలవారు మాత్రమే కోరుకొనుచున్నది. విజ్ఞానమునకు సామాన్యప్రజలకు అధికమైన అభివృద్ధి కలిగించుటకే ఆంధ్రులందరుయిట్లుకోరుచున్నారు. దీనివల్ల రాష్ట్రీయస్వపరిపాలనను సఫలమగును. స్వపరిపాలనముయథార్థముగాను స్థిరముగాను ఫలప్రదంగానువుండవలెనని యిది వెంటనేయేర్పడవలెను. రాష్ట్రీయ స్వపరిపాలనంలో గ్రామవాసులందరూకూడా అధికముగాపాల్గొనవలెను. మదరాసుమంత్రులలోముగ్గురు ఆంధ్రులుండేవారు. మదరాసు అసెంబ్లీఅధ్యక్షుడుఆంధ్రుడు. పార్లమెంటరీకార్యదర్శులలో నలుగురైదుగురు ఆంధ్రులు. ప్రభుత్వోద్యోగులలో ఆంధ్రులువుండవలసినంతమందియిప్పుడులేరు. ఆంధ్రదేశంలో సామాన్యప్రజలు విద్యార్థులున్నూకూడా ప్రత్యేకాంధ్రరాష్ట్రమునుకోరుచున్నారు. ప్రభుత్వము వారుదీనినంగీకరించకపోతే ౧౭౦లక్షలమంది ఆంధ్రులకుఅధికమైన ఆగ్రహము కలుగును.

—

ప. ఘ. వ. నిజాంస్టేటు రైల్వే

నోటీసు

1-5-1942 నుండి ప్యాసింజరు బండ్లమార్పులు

1-5-1942 నుండి ప్యాసింజరుబండ్ల రాకపోకల కాలములోమార్పును అనుసరించి యీక్రిందిప్యాసింజరుబండ్లు 30 ఏప్రిల్ 1942 నాడు యీ క్రిందిమార్పుచేయబడినకాలములో నడచును

44 డౌన్			43 అప్		
పూర్నా	పోక	16-40	పర్లి వైద్యనాథ్	పోక	23-15
పర్భని	రాక	17-42	పర్భని	రాక	02-50
	పోక	18.05		పోక	03.30
పర్లి వైద్యనాథ్	రాక	21-45	పూర్నా	రాక	01-35

రాకపోకలు పూర్తి వివరములకు 1-5-1942 నుండి స్టేషన్లలో ప్రకటింపబడు పెద్ద టైంటేబుల్సును చూడుడు.

జై ఆర్డరు

Golkonda Patrika

Volu 16 — No 98 | *Published on every Monday and Thursday — Hyderabad Dn.* | 30—4—1942

మ. ఘ. వ. నిజాం స్టేటు రైల్వే

1 మే 1942 నుండి అమలునకువచ్చు ప్యాసింజరుబండ్ల రాకపోకలకాలముల సంక్షిప్తపట్టిక

పెద్ద లైను

		2 ప్యాసిం.	78	22 మిక్స్డ్	4 ప్యాసింజరు	10	2	14 మిక్స్డ్	6 (గ్రా.ఎక్స్)
		గం-ని	గం-ని	గం-ని (పర్లివైద్యనాథ్ నుం)	గం-ని	గం-ని (బీదర్ నుండి)			
వాడి ...	పో.	3-40			12-0				
వికారాబాదు ...	రా.	6-30		20-10	14-26	17-38			
	పో.	6-38		20 35	14-34	17-41			
బేగంపేట ...	పో.	8-3		22-35	15-50	18-57			
హైదరాబాదు డి. క. ...	రా.	8-22		22-52	16-4	19-9			
	పో.	8-32	11-39	23-10	16-14	19-12	19-30		
సికింద్రాబాదు ...	రా.	9-4	12-6	23-45	16-45	19-39	19-55		
	పో.	9-50	12-10				20-10		
భువనగిరి ...	పో.	10-57	13-5				21-11		
కాజీపేట ...	రా.	13-17	14-47				23-0		
బల్హార్షా ...	రా.								21-22 (ఢిల్లీ నుండి)
	పో.							15-45	21-47
కాజీపేట ...	రా.							22-20	2-59
	పో.	13-32	14-55					23-42 (8 మిక్స్)	3-34
వరంగల్ ...	పో.	13-43	15-5					23-56	3-45
డోర్నకల్ ...	రా.	15-40						2-20	5-24
	పో.	15-57						2-37	5-41
బెజవాడ ...	రా.	18-56						6-10	8-40 (మద్రాసు 9-5)
	పో.								

		1 ప్యా.	7 మిక్స్డు / 13 మిక్స్డ్	11 ప్యా.	9 రై.కా.	5 జి.టి. ఎక్స్‌ప్రెస్	3 ప్యా.	21 మిక్స్.	77
		గం-ని	గం-ని	గం-ని	గం-ని	గం-ని	గం-ని	గం-ని	
బెజవాడ	రా.	...	...			17-30 (ఎక్స్ మద్రాసు)			
	పో.	6-15	20-0			17-54			
డోర్నకల్ జం.	రా.	9-32	23-40			20-28			
	పో.	9-48	0-15			20-51			
వరంగల్	పో.	11-49	3-6			22-36			15 40
కాజీపేట	రా.	12-6	3-29			22-52			15 51
	పో.		5-20			23-32			
బల్హార్షా	రా.		12-00			4-50 (ఢిల్లీ)			
	పో.					5-10			
కాజీపేట	రా.								
	పో.	12-45		4-0					16 55
భువనగిరి	పో.	15-7		5-56					17-32
సికింద్రాబాదు	రా.	16-20		7-0					18 28
	పో.	17-5		7-12	9-55		9-8	5-50	18-32
హైదరాబాదు డి. క.	రా.	17-29		7-40	10-20		9-37	6-15	18-57
	పో.	17-40			10-25		9-45	6-30	
బేగంపేట	పో.	17-54			10-38		9-57	6-49	
వికారాబాదు	రా.	19-36			12-2		11-22	9-18	
	పో.	19-56			12-5		11-49	9-31	
వాడి	రా.	22-36			బీదర్-		14-27	పర్లి	

బ్రాంచి లైనుబండ్లు

వికారాబాదు-పర్లివైద్యనాథ్ సెక్షన్

		21 మి.	9 రై.కా.
		గం-ని (సికిం. నుండి)	గం-ని (సికిం. నుండి)
వికారాబాదు	రా.	9-13	12-2
	పో.	9-31	12-5
జహీరాబాదు	రా.	13-4	13-44
బీదర్	పో.	13-55	
పర్లివైద్యనాథ్	రా.	22-15	

		10 రై.కా.	27
		గం-ని	గం-ని
పర్లివైద్యనాథ్	పో.		6-50
జహీరాబాదు	రా.		15-47
బీదర్	పో.	15-59	16-49
వికారాబాదు	రా.	17-38	20-10
	పో.	17-41	20-35
		సికిం. నుండి	సికిం. నుండి

డోర్నకల్ జం.కు సింగరేణికాలరీస్ సెక్షన్

		16 మిక్స్డ్
		గం-ని
డోర్నకల్ జం.	పో.	10-35
సింగరేణికాలరీస్	రా.	12-0

		15 మిక్స్డ్
		గం-ని
సింగరేణికాలరీస్	పో.	13-10
డోర్నకల్ జం.	రా.	14.30

డోర్నకల్ జంక్షన్-భద్రాచలంరోడ్ సెక్షన్

		18 మి.	20 మి.
		గం-ని	గం-ని
డోర్నకల్ జం.	పో.	9-52	23-0
భద్రాచలంరోడ్	రా.	12-9	1-3

		17 మి.	19 మి.
		గం-ని	గం-ని
భద్రాచలంరోడ్	పో.	13-22	2-35
డోర్నకల్ జం.	రా.	15-45	5-45

చిన్న లైను

		37 ప్యాసిం. / 44 మిక్స్డ్	35 ప్యాసిం.	34 ప్యాసిం.	41 పటిల / 32 ప్యాసిం.
		గం-ని	గం-ని	గం-ని	గం-ని
ద్రోణాచలం ...	పో.		11.10		15-40
కర్నూలు టౌను	రా.		12-20		17-0
	పో.		12-45		
మహబూబ్‌నగర్	రా.		16-28		
	పో.	6-20	16-36		
హైదరాబాదు ఎం.జి.	రా.	9-52	19-26		
	పో.	10-1	19-30	6.0	17-16
సికింద్రాబాదు	రా.	10-20	19-50	6 30	17-40
	పో.			6-52	18-0
నిజామాబాదు	రా.			11-28	22-32
	పో.			11.44	22-44
నాందేడు ...	పో.			14-41	1-27
పూర్ణ	రా.			15-30	2-7
	పో.	16-40		15-55	2-27
పర్భణి	రా.	18.0		16-39	3-2
	పో.	18-20 (పర్లి)		16-49	3-12
జాల్నా	రా.			19 50	5-55
	పో.			20-15	6-10
ఔరంగాబాదు ...	రా.			21-53	7-52
మన్మాడు	రా.			0-50	10-55

		33 ప్యాసిం.	31 ప్యాసిం.	43 మిక్స్డు / 8 / 36 ప్యాసిం. / 42	38 ప్యాసిం. / 42 మిక్స్డు
		గం-ని	గం-ని	గం-ని	గం-ని
మన్మాడ్ ...	పో.	2-5	14-35		
ఔరంగాబాదు	,,	4-50	17-36		
జాల్నా ...	రా.	6-40	19-25	ఎక్స్ పర్లి	
	పో.	6-52	19-56		
పర్భణి	రా.	9-42	22-3	2-50	
	పో.	9-47	22-42	3-30	
పూర్ణ ...	రా.	10-29	23-20	4.50	
	పో.	10-49	23-40		
నాందేడు ...	,,	11-30	0-25		
నిజామాబాదు	రా.	14-36	3-28		
	పో.	14-48	3-40		
సికింద్రాబాదు ...	రా.	19-33	8-30		
	పో.	19-53	8-53	6-48	17-42
హైదరాబాదు ఎం. జి.	రా.	20.10	9-10	6-56	17-58
	పో.			7-3	18-3
మహబూబ్‌నగర్	రా.			9-49	21-15
	పో.			9-57	
కర్నూలు టౌను	రా.			13-25	
	పో.			13-48	17-35
ద్రోణాచలం ...	రా.			15-00	20-00

బ్రాంచి లైనుబండ్లు

పూర్ణ-హింగోలి శెక్షనులు

		45 మిక్స్డ్
		గం-ని
పూర్ణ ...	పో.	6-0
హింగోలి ...	రా.	9.55

		46 మిక్స్డ్
		గం-ని
హింగోలి ...	పో.	11-[illegible]
పూర్ణ ...	రా.	14-45

పర్భని పర్లివైజ్ నాథు సెక్షన్

		44 మిక్స్డు
		గం-ని (ఎక్స్ పూర్ణ)
పర్భణి ...	రా.	18-0
	పో.	18.20
పర్లివైజ్యనాథ్ ...	రా.	22-0

		43 మిక్స్డు
పర్లివైజ్యనాథ్ ..	పో.	23.15
పర్భణి ...	రా.	2.50
	పో.	3-30
		పూర్ణకు

నిజామాబాదు జాన్‌కంపేట్-బోధన్ సెక్షన్

		50 మిక్స్డు	52 మిక్స్డు
		గం-ని	గం-ని
నిజామాబాదు ...	పో.	6-20	15-0
బోధన్ ..	రా.	8-30	16-5

		49 షటిల్	51 మిక్స్డు
		గం-ని	గం-ని
బోధన్ ...	పో.	9-20	15.45
నిజామాబాదు ...	రా.	0-25	18-40

సికింద్రాబాదు
తేది 5 ఏప్రెల్ 1942

ఎ. డబ్ల్యు. వాట్స్.
చీఫ్ ట్రాన్స్‌పోర్టేషను సూపరింటెండెంటు

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press Hyderabad Dn. Editor S. Prathapa Reddy B. A. B.